

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 269 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 9-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## పెట్టుబడుల సదస్సుకు తరలిరండి!

**- కెనడా కంపెనీలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం.. కెనడా హై కమిషనర్ క్రిస్ కూటర్‌తో భేటీ - ఫ్యూచర్‌సిటీల్లో కెనడా భాగస్వామ్యానికి అవకాశాలపై చర్చ - ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ ప్రారంభం నేపథ్యంలో గోద్రేజ్ ప్రతినిధుల భేటీ**



**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** ఈ ఏడాది డిసెంబరులో నిర్వహించనున్న 2వ తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాలని కెనడాకు చెందిన కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానిం చారు. పెట్టుబడులకు, వ్యాపార భాగస్వామ్యాలకు తెలంగాణ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. భారత్‌లో కెనడా హై కమిషనర్ క్రిస్ కూటర్ బుధవారం సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెనడా-తెలంగాణ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయటంపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్‌సిటీ వంటి ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై మాట్లాడు కున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణ సాధించిన పురోగతిని క్రిస్ కూటర్‌కు వివరించారు. ఫార్చ్యూన్-500 కంపెనీల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకుంటు న్నాయని తెలిపారు. మూసీ నది పునరుద్ధరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, నదీ తీరాన్ని అభివృద్ధి చేసి కొత్త ఆర్థిక వ్యవస్థను నిర్మించాలన్న లక్ష్యంతో పని చేస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామన్నారు.

## పేద విద్యార్థికి అండ



**- 10 శాతం డైట్ చార్జీలు పెంపు: సీఎం- రూ.100 కోట్లతో హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు మరమ్మతులు - సంక్షేమశాఖలపై చంద్రబాబు సమీక్ష**

**అమరావతి, జులై 8 (వన్‌నేషన్):** ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు చెల్లించే డైట్ చార్జీలను 10 శాతం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులున్నాయని... వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థికశాఖ అధికారులు సూచించగా, లేదు.. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ చార్జీలను పెంచాలని సీఎం స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని, దీనికి తగినట్లుగానే వారికి అన్ని రకాల అవకాశాలు అందాలన్నారు. మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతోపాటు పోషకాహారాన్నీ అందించాల్సిన అవసరముందన్నారు. సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, దీనికోసం పెద్దఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లలో నెట్ జీరో విధానాన్ని అమలుచేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్సిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. అక్కడ మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలి. అన్నీ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లకు మెయింటినెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీనికోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నతవిద్య, పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలి. విద్యతో సమానంగా శిక్షణ ఉండాలి.

## 2013లోనే సింగరేణికి తాడిచర్ల బ్లాక్-2

**- మైనింగ్ లీజు క్లియరెన్స్ ఇవ్వడం కొత్త విషయం - కానీ, ఇప్పుడే కేటాయించినట్లు కిషన్‌రెడ్డి చెబుతున్నారు: భట్టి**



**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** తాడిచర్ల బ్లాక్-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయిం చారన్న అంశం కొత్తది కాదని, ఉమ్మడి ఏపీలో 2013 సెప్టెంబరు 16వ తేదీనే కేంద్రప్రభుత్వం ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయిం చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆ గనిలో సింగరేణి సంస్థ మైనింగ్ చేయడానికి అవసరమైన లీజు అనుమతులు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి కిషన్‌రెడ్డి కొత్తగా తాడిచర్ల బ్లాక్-2 గనిని సింగరేణికి కేటాయించినట్లు చెప్తున్నారని విమర్శించారు. బుధవారం మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడారు. గనులు, ఖనిజాల అభివృద్ధి నియంత్రణ సవరణ చట్టం(ఎంఎండీఆర్ యాక్ట్)-2015 రావడానికి ముందే తాడిచర్ల బ్లాక్-2 కేటాయింపులు జరిగాయని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం అమల్లో ఉన్న చోట ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే బొగ్గు బ్లాకులు కేటాయించాలని యూపీఏ-2 హయాంలోనే నిర్ణయం తీసుకొని తాడిచర్ల-2ను సింగరేణికి కేటాయించారన్నారు. ఈ నేపథ్యంలోనే "బ్లాకులో మైనింగ్ లీజు క్లియరెన్స్ ఇవ్వాలని సీఎం రేవంత్, నేను పదే పదే కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. ఇదే అంశంపై 2024 మార్చిలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, జూలై 4న ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాశారు. నిరంతర విజ్ఞప్తుల అనంతరం మైనింగ్ లీజు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది" అని భట్టి వివరించారు. కేంద్రప్రభుత్వానికి సింగరేణిపై ప్రేమ ఉంటే గోదావరి లోయలో బొగ్గు బ్లాకులను వేలంతో సంబంధం లేకుండా కేటాయించాలని కోరారు.

## పెట్టుబడులతో ఏపీకి రండి!

**- సింగిల్ విండో విధానంలో అనుమతులు - మారిటైమ్ వ్యాపారానికి ఏపీ అనుకూలం - దక్షిణ కొరియా పర్యటనలో మంత్రి లోకేశ్**



**అమరావతి, జులై 8 (వన్‌నేషన్):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ దక్షిణ కొరియా పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన పలు కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. పెట్టుబడులకు ఏపీ అన్ని విధాలా అనుకూలమని, తమ రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నాలుగో రోజు పర్యటనలో లోకేశ్ సియోల్ నుంచి దక్షిణ కొరియా ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌కు రైల్లో వెళ్లారు. కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. బీఎన్‌కే ఫైనాన్షియల్, బూయంగ్, హ్యోసంగ్ గ్రూప్‌లతో వేర్వేరుగా భేటీలకు హాజరయ్యారు.


మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్య ంత అనుకూలమని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. బుసాన్‌లో ఏపీఈడీబీ ఆధ్వర్యంలో 'అపెక్స్ కొరియా' పేరిట ఏర్పాటు చేసిన పెట్టుబడిదారుల సహాయ, అనుసంధాన కేంద్రాన్ని లోకేశ్ ప్రారంభించారు. ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపే కొరియా సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఇది అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసిన సంస్థలకు కూడా అవసరమైన సేవలు అందిస్తుందని చెప్పారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం

**- తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు - సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమం**




**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు చట్టాన్ని అమలు సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని శ్రీనివాసరావు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

నషా ముక్త్ భారత్ అభియాన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుందని శ్రీనివాసరావు వివరించారు. డ్రగ్స్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, వ్యసనపరులకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించడం ఇందులో ప్రధానమైనవని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత భారత స్వప్నాన్ని సాకారం చేసేందుకు పౌరులంతా అప్రమత్తంగా ఉంటూ, డ్రగ్స్ వ్యతిరేక చర్యలకు చురుగ్గా మద్దతు ఇవ్వాలని కోరారు. అంతకుముందు పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కట్టుబడి ఉందని చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. అవగాహన, నివారణ, సరైన నిర్ణయాలు తీసుకోవడమే డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలని ఆమె పేర్కొన్నారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలిచి, వారు గౌరవప్రదంగా తిరిగి సమాజంలో కలిసిపోయేలా సహాయం చేయాల్సిన ప్రాధాన్యతను ఆమె గుర్తుచేశారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు, కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని వక్తలు కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల ఎవాల్యుయేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్టా, అధ్యాపకులు, విద్యార్థులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంఈఓ గా మండలానికి ఉత్తమ సేవలు అందించిన గవ్వ జ్యోతి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జులై 8 (వన్ నేషన్ ప్రతినిధి):** రామన్నపేట మండలానికి ఎంఈఓ గా 2 సంవత్సరాలు తన పదవీకాలంలో ఉత్తమ సేవలు గవ్వ. జ్యోతి అందించినారు. రామన్నపేట మండల కేంద్రంలో గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ రామన్నపేట మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించినారు 2024-25, 2025- 26 విద్యా సంవత్సరంలో మండల వ్యాప్తంగా అడ్మిషన్స్ పెంచడంలో ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు సహకారంతో ప్రతి గ్రామంలో తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది అని తల్లిదండ్రులకు వివరిస్తూ గణనీయంగా అడ్మిషన్స్ సంఖ్య పెంచడం లో కీలకపాత్ర వహించినారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించి. మండల వ్యాప్తంగా ఉత్తమ ర్యాంకులు సాధించడంలో కీలక పాత్ర పోషించినారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయకూడదని. విద్య వ్యాపారంగా కాకుండా విద్య లాగా ఉండాలని పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి కార్యక్రమానికి తన వంతుగా ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు ప్రతి సంక్షేమ పథకం అదేవిధంగా చూసేది. విద్యార్థులకు మిడ్ డే మీల్స్ అందే విధంగా నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా పర్యవేక్షణ చేయడంలో కీలక పాత్ర పోషించినారు. ప్రార్థన సమయానికి ఉపాధ్యాయులు రావాలని 20 నిమిషాల ముందే ఆయా పాఠశాలలను మండలానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలను కూడా సందర్శించి వారితోపాటు ప్రార్థన సమయంలో పాల్గొనేది. తన పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రతినిత్యం విద్యార్థుల కోసం మాత్రమే తన సర్వీసు ఉపయోగించినారు. రామన్నపేట మండల ఎంఈఓ గవ్వ జ్యోతి ఉత్తమ సేవలు అందించినారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కార దిశగా సర్కార్ చర్యలు చేపట్టాలి

**- టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్**



**నాంపల్లి, జులై 8 (వన్‌నేషన్):** ఉద్యోగుల న్యాయమైన పెండింగ్ కోసం పరిష్కార దిశగా ప్రభుత్వం వెంటనే అధికారికంగా చర్యలు తీసుకుని అమలు చేయాలని టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కోరారు. అలాగే ఉద్యోగులు, పెన్షనర్లకు చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న పీఆర్సీని కూడా ప్రకటించాలని కోరారు. ఈమేరకు మంగళవారం మాసాబ్ట్యాంక్ వద్ద రంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ ఆఫీస్ లో జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయా సమస్యలను సౌహార్దంగా



పరిష్కరించి కార్యరూపం దాల్చేందుకు ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఒత్తిడి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

ఆయా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జరిగే ఉద్యోగుల్లో ఉద్యోగుల భాగస్వామ్యం కావాలన్నారు. రంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు యశ్వంత్ సారధ్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. టీఎన్జీఓ ఉద్యమంలో వారి భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నుంచి వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు భారీగా విచ్చేసి రంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు యశ్వంత్, కార్యదర్శి శ్రీనివాస్ రావులను పూలదండలు, గజమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. టీఎన్జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, సహాయకార్యదర్శి ఎం.నర్సింహారావు గౌడ్, కోశాధికారి ఉమాదేవి, కేంద్ర సంఘం ప్రతినిధులు డి. కొండారెడ్డి, జి. గోపాల్ రెడ్డి,శైలజ, నగర టీఎన్జీఓ శాఖ అధ్యక్షుడు కె.శ్రీకాంత్ పలువురితోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



# హ్యాపీ మొబైల్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం

**- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఫ్రాంచైజీ భాగస్వాములకు ఆహ్వానం - సినీనటి నిధి అగర్వాల్ చేతుల మీదుగా హ్యాపీ మొబైల్స్ ఫ్రాంచైజీ వ్యాపారం ప్రారంభం**



**తిరుపతి, జులై 8 (వన్‌నేషన్):** ఎనిమిదేళ్ల క్రితం వినియోగదారులకు నమ్మకమైన పారదర్శకమైన సులభ మైన టెక్నాలజీ సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రారం భమైన హ్యాపీ మొబైల్స్ నేడు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ప్రముఖ మల్టీ బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ చైన్ గా ఎదిగింది ఒకే స్టోర్ తో ప్రారంభమైన సంస్థ ప్రస్తుతం 100కు పైగా స్టోర్లతో లక్షలాది మంది వినియోగదారులకు సేవలు అందిస్తూ విశ్వసనీయ బ్రాండ్ గా నిలిచింది. సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ హ్యాపీ మొబైల్ ఫ్రాంచైజీ ప్రారంబోత్సవానికి తిరుపతి రావడం చాలా సంతోషంగా ఉంది, నాకు ఎప్పుడు తిరుపతి వచ్చిన చాలా హ్యాపీ ఉంటుంది. నేను పెళ్ళి చేసుకున్నా ఫస్ట్ తిరుపతి కె వస్తా అని అన్నారు.

ప్రస్తుతం హ్యాపీ మొబైల్స్ కేవలం మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా స్మార్ట్ ఫోన్లు, లాప్టాప్స్, టెలివిజన్లు, టాబ్లెట్లు, స్మార్ట్ గాడ్జెట్స్ లో వేరబుల్స్ యాక్సిసరీస్ పై ఉత్పత్తుల ఫైనాన్స్ సదుపాయాలు, ఆఫ్టర్ సేల్స్ సపోర్ట్ వంటి సేవలను ఒకే చోట అందిస్తోంది. అలాగే మొదటి సారి రాజంపేట హ్యాపీ మొబైల్ ఫ్రాంచైజీ స్టోర్ లో ఏసీ మరియు వాషింగ్ మెషీన్ల కూడా అందుబాటులో ఉన్నాయి. బలమైన రిటైల్ నెట్వర్క్ సమర్థవంతమైన వ్యాపార విధానాలు మార్కెట్ అనుభవంతో హ్యాపీ మొబైల్స్



ఇప్పుడు తన తదుపరి అభివృద్ధి దశలోకి అడుగుపెడుతోంది, ఇప్పుడు మరిన్ని నగరాలకు హ్యాపీ ని తీసుకెళ్లే సమయం వచ్చింది. తదుపరితరం పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషిస్తున్న పారిశ్రామికవేత్తలకు హ్యాపీ మొబైల్స్ ఫ్రాంచైజీ భాగస్వామిగా మారెందుకు ఆహ్వానం పలుకుతోంది, ఇది కేవలం వ్యాపార అవకాశం మాత్రమే కాదు, విశ్వసనీయమైన బ్రాండ్ తో కలిసి విజయవంతమైన రిటైల్ వ్యాపారాన్ని నిర్మించుకునే అరుదైన అవకాశం.

### ఫ్రాంచైజీ భాగస్వాములకు లభించే ప్రయోజనాలు

విజయవంతమైన మల్టీ బ్రాండ్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ బిజినెస్ మోడల్, బలమైన బ్రాండ్ గుర్తింపు వినియోగదారుల విశ్వాసం. స్టోర్ ప్లానింగ్, ప్రారంభానికి పూర్తి సహకారం. మార్కెటింగ్, ప్రమోషన్ సపోర్ట్, ప్రముఖ జాతీయ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ల ఉత్పత్తులకు ప్రాధాన్యత, నిరంతర ఆపరేషనల్ గైడెన్స్ వ్యాపార సహాయం, అత్యాధునిక టెక్నాలజీ ఆధారిత రిటైల్ సిస్టమ్స్, ప్రాసెస్లు. హ్యాపీ మొబైల్స్ సి.ఎమ్.డి కృష్ణ పవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట సంతోష్ మరియు సి.ఓ.ఓ శశి కిరణ్ మాట్లాడుతూ ప్రతి కొత్త స్టోర్ మా వ్యాపార విస్తరణ మాత్రమే కాదు, కొత్త ప్రాంత ప్రజలకు కూడా అదే స్థాయి విశ్వాసం, సేవ, నిబద్ధతను అందించే మరో అవకాశం. భాగస్వాములను ఆహ్వానించడం ద్వారా రిటైల్ వ్యాపారాన్ని మాత్రమే కాకుండా, బలమైన సంబంధాలను నిర్మించే మా ఈ ప్రయాణంలో మీరు భాగ స్వాములు కావాలని మరియు ఆంధ్రప్రదేశ్ తెలంగాణల లో మరిన్ని నగరాలకు హ్యాపీని తీసుకెళ్లాలి అని తెలిపారు.

# టీ-హబ్, హైదరాబాద్‌లో అంతర్జాతీయ "ఏఐ ఆధారిత సెమీకండక్టర్ మరియు శక్తి




## - సమర్థ హార్డ్‌వేర్" వర్క్‌షాప్ విజయవంతంగా ముగింపు

**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో, అమెరికాలోని పెన్ స్టేట్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహించిన "కృత్రిమ మేధస్సు ఆధారిత సెమీకండక్టర్ మరియు శక్తి-సమర్థ హార్డ్‌వేర్" అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్ నేడు హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ మరియు ఐఈఈఈ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ హైదరాబాద్ చాప్టర్ సాంకేతిక సహకారం అందించాయి.

ఈ వర్క్‌షాప్‌ను శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్, బీవీఆర్ఐటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ హైదరాబాద్ మరియు బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్ సంయుక్తంగా నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుండి 350 మందికి పైగా ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల నిపుణులు, విధాన రూపకర్తలు మరియు విద్యార్థులు పాల్గొని కృత్రిమ మేధస్సు, వీఎల్ఎస్ఐ, సెమీకండక్టర్ సాంకేతికతలు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఫోటానిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు తదుపరి తరం హార్డ్‌వేర్ వ్యవస్థలపై సవివరంగా చర్చించారు. ప్రారంభ సమావేశంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం ముఖ్య అతిథిగా పాల్గొని, కృత్రిమ మేధస్సు యుగానికి అనుగుణంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న వినూత్న విద్యా విధానాలను వివరించారు. బోధన, అభ్యాసం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు నైపుణ్యాభివృద్ధిలో ఏఐ వినియోగాన్ని విస్తృతంగా ప్రవేశపెట్టి విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక రంగాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే సెమీకండక్టర్ తయారీ, చిప్ డిజైన్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ మరియు ఏఐ ఆధారిత సాంకేతిక రంగాలలో భారతదేశానికి లభిస్తున్న అపార అవకాశాలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

తదనంతరం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ ప్రసంగించారు. అనంతరం అమెరికాలోని పెన్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మాధవన్ స్వామినాథన్ "3డి హెటరోజీనియస్ ఇంటిగ్రేషన్" మరియు తదుపరి తరం సెమీకండక్టర్ వ్యవస్థల భవిష్యత్తుపై కీలక ఉపన్యాసం అందించారు. మొదటి రోజు జరిగిన సాంకేతిక సదస్సుల్లో నూపుర్ షా, నవీన్ బిష్ణోయ్ (మార్వెల్ టెక్నాలజీ), ప్రొఫెసర్ శరత్ శ్రీరామ్ (ఆర్ఎంఐటి విశ్వవిద్యాలయం), రవికాంత్ రెడ్డి (ఎన్ఎక్స్ పి), డాక్టర్ చరణ్ గురుమూర్తి (టాటా ఎలక్ట్రానిక్స్), డాక్టర్ భగవతి ప్రసాద్ (ఐఐఎస్ సి బెంగళూరు), డాక్టర్ సూరజ్ రంగరాజన్ (అప్లైడ్ మెటీరియల్స్ ఇండియా), డాక్టర్ నికిత అంబాసనా (సిమ్‌యోగ్ టెక్నాలజీ), శరత్ బాబు కోటంరాజు (ఏఎండి) తదితర ప్రముఖులు ఏఐ ఆధారిత నెట్‌వర్క్ పరివర్తన, సెమీకండక్టర్ ఆవిష్కరణలు, బయోసెన్సింగ్, ఎడ్జ్ కంప్యూటింగ్, మెమరీ టెక్నాలజీలు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ టెస్టింగ్ మరియు ఫిజికల్ ఏఐ వంటి అంశాలపై ప్రసంగించారు. "వీఎల్ఎస్ఐ & సెమీకండక్టర్ల కోసం విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ" అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో భారతదేశ సెమీకండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడానికి పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యం, ఉమ్మడి పరిశోధనలు మరియు నైపుణ్యాభివృద్ధిపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. "ఎడ్జ్ ఏఐ ఇన్ సెమీకండక్టర్స్" అంశంపై జరిగిన మరో చర్చలో ఎఫ్ పిజిఏ యాక్సిలరేషన్, చిప్ ధృవీకరణ, ప్రాసెసర్ నిర్మాణా లు మరియు భవిష్యత్ సెమీకండక్టర్ రూపకల్పనపై విశ్లేషణ జరిగింది. రెండవ రోజు ఐఐటీ రోపర్ కు చెందిన ప్రొఫెసర్ రోహిత్ శర్మ, ఇండియా సెమీకండక్టర్ మిషన్ కు చెందిన డాక్టర్ మనీష్ కుమార్ హూడా, పెన్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ క్రిస్టోస్ ఆర్గిరోపోలస్, లిహిటాచి (జపాన్)లికు చెందిన డాక్టర్ యుటాకా ఉఎమత్సు, కేన్స్ సెమీకాన్కు చెందిన పాల్ ఇలంగోవన్, ఐఐటీ హైదరాబాద్కు చెందిన డాక్టర్ సాయిరామకృష్ణ మల్లాడి, సీఎంటీఐ, బెంగళూరుకు చెందిన డాక్టర్ హర్ష సంజీవ్ తదితరులు సిగ్నల్ మరియు థర్మల్ కో-డిజైన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, గ్రాఫీన్ ఆధారిత టెరాహెర్ట్జ్ ఫోటానిక్స్, అధునాతన సెమీకండక్టర్ పరికరాలు, ఎంఈఎంఎస్ సాంకేతికతలు మరియు ఫోటానిక్స్ క్యారెక్టరైజేషన్‌పై ప్రసంగించారు.

"సిలికాన్ నుండి సిస్టమ్స్ వరకు: అల్గోరిథమ్--హార్డ్‌వేర్ సహ-ఆప్టిమైజేషన్ ద్వారా శక్తి-సమర్థ ఏఐ కంప్యూటింగ్" అనే అంశంపై జరిగిన మరో ప్యానెల్ చర్చలో స్థిరమైన ఏఐ హార్డ్‌వేర్ అభివృద్ధి మరియు భవిష్యత్ కంప్యూటింగ్ నిర్మాణాలపై విశ్లేషణ జరిగింది.

ముగింపు సాంకేతిక సదస్సుల్లో లియునివ్యాప్ (మలేషియా)లికు చెందిన ప్రొఫెసర్ అస్రాల్, ఐఐటీ భువనేశ్వర్ కు చెందిన డాక్టర్ అక్షయ్, జేఎన్‌టీయూహెచ్ పరిశోధన మరియు అభివృద్ధి సంచాలకురాలు ప్రొఫెసర్ సత్య సావిత్రి, ఐ వి పి సెమీకండక్టర్స్ కు చెందిన విజయ్, హోరిబా ఇండియాకు చెందిన పరిక్షిత్ సెంగుప్తా, ఐఐటీ బాంబేకు చెందిన ప్రొఫెసర్ ప్రదీప్ దీక్షిత్ తదితరులు న్యూరల్ నెట్‌వర్క్‌ల కోసం వీఎల్ఎస్ఐ రూపకల్పన, శక్తి-సమర్థ ఎఫ్ పిజిఏ యాక్సిలరేటర్లు, ఎస్ఐసి మరియు జీఏఎన్ టెక్నాలజీలకు అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఏఐ ఆధారిత మెట్రాలజీ, ఏఐ మౌలిక వసతుల కోసం పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు గ్లాస్ సబ్‌స్ట్రేట్ మెటలైజేషన్ వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారు.

ప్రసంగించిన అతిథులను శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ శ్రీ కె. సాయి సుమంత్ ఘనంగా సత్కరించారు. ఈ అంతర్జాతీయ వర్క్‌షాప్ విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు పరిశోధనా సంస్థల మధ్య జ్ఞాన మార్పిడికి సమర్థవంతమైన వేదికగా నిలిచి, విద్యార్థులు మరియు అధ్యాపకులను సెమీకండక్టర్ సాంకేతికతలు మరియు ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ రంగాలలో పరిశోధన, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగేందుకు ప్రేరేపించింది.

కార్యక్రమం చివరలో బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , నర్సాపూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రముఖ వక్తలు, ప్యానెల్ సభ్యులు, నిర్వాహకులు, పాల్గొన్న ప్రతినిధులు, సహకరించిన సంస్థలు, సాంకేతిక భాగస్వాములు మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# 2026-2028 కాలానికి టీజీ జిడిఏ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం టి జి జి డి ఏ 2026--2028 కాలానికి రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలియజేయడానికి సంతోషిస్తోంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు: డా. బి. నరహరి, సెక్రటరీ జనరల్: డా. ఆర్. లాలు ప్రసాద్ రాథోడ్, కోశాధికారి: డా. ఎ. లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు: డా. బి. ఉమాకాంత్ గౌడ్, డా. ఎ. శ్రీ కృష్ణారావు, డా. ఆర్. దీనదయాళ్, డా. సి.హెచ్. కళ్యాణ్, కార్యదర్శులు: డా. జె. భూపేందర్ సింగ్ రాథోడ్, డా. ఎం. విష్ణువర్ధన్, డా. ఎ. విశాల్, డా. కె. రమేష్, డా. వి. రవి ప్రవీణ్ రెడ్డి కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం, తమపై అపారమైన విశ్వాసం ఉంచి సహకారం అందించిన ప్రభుత్వ వైద్యులందరికీ, ప్రాథమిక సభ్యులకు, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు జనరల్ కౌన్సిల్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ ఏకగ్రీవ ఎన్నిక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యుల ఐక్యతకు, సమష్టి బలానికి ప్రతీక. ప్రభుత్వ వైద్యుల సంక్షేమం, సేవా నిబంధనలు వృత్తిపరమైన గౌరవ పరిరక్షణ కోసం మరింత బాధ్యతతో, అంకితభావంతో పనిచేయడానికి నూతన రాష్ట్ర కార్యవర్గం కట్టుబడి ఉంది. మా తక్షణ ప్రాధాన్యతలు



డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ పెండింగ్‌లో ఉన్న రీడిప్లాయ్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయడం, పదోన్నతులు కల్పించడం ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయడానికి నియామకాలు చేపట్టడం. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పిఆర్సి సవరించిన వేతన స్కేళ్ల అమలు పరిధీయ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న వైద్యులకు పెరిఫెరల్ మెడికల్ కాలేజ్ అలవెన్స్ మంజూరు చేయించడం. డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డాక్టర్ రవీందర్ నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త డిఎంహెచ్ఓ పోస్టులను మంజూరు చేయించడం మరియు టైమ్-బౌండ్ ప్రమోషన్లను అమలు చేయించడం. ఇవే కాకుండా ప్రభుత్వ వైద్యుల పదోన్నతులు, నియామకాలు, బదిలీలు, సేవా నిబంధనలు సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుంది. నూతన రాష్ట్ర కార్యవర్గం ఐక్యత, పారదర్శకత నిబద్ధతతో పనిచేస్తూ, ప్రభుత్వ వైద్యుల న్యాయమైన డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తుందని హామీ ఇస్తోంది. మా బృందంపై విశ్వాసం, నమ్మకం ఉంచి మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ వైద్యుడికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు. డా. బి. నరహరి రాష్ట్ర అధ్యక్షులు, డా. ఆర్. లాలు ప్రసాద్ రాథోడ్ సెక్రటరీ జనరల్, డా. ఎ. లక్ష్మీ నారాయణ రాష్ట్ర కోశాధికారిగా పదవికి ఎంపిక చేశారు.



# యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ, న్యూజెర్సీ వారు డాక్టరేట్ పట్టా ప్రదానం



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 8 (వన్‌నేషన్):** చైర్మన్ & ఫౌండర్: సయ్యద్ షఫీ కూకట్పల్లి కీ చెందిన గత 15 సంవత్సరాలుగా బయో ఫెర్టిలైజర్స్ మరియు ఆర్గానిక్ పెస్టిసైడ్స్ ఉత్పత్తులతో వ్యవసాయ రంగంలో నిరంతర సేవలందిస్తూ, రైతుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నాము. నాణ్యమైన ఉత్పత్తులు, సాంకేతిక సలహాలు మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందించడం ద్వారా వేలాది మంది రైతుల విశ్వాసాన్ని పొందాము. ఈ సేవలకు గుర్తింపుగా యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ, న్యూజెర్సీ వారు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం పాండిచ్చేరిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు అందరూ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏ ఐ ఫీచర్లతో ఒప్పో రేనో 16




**హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్):** ఒప్పో ఇండియా కొత్త లిరేనో 16లి మరియు లిరేనో 16సి 5 జి స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసింది. ఏ ఐ పోర్ట్రెయిట్ కెమెరా, ఏ ఐ రీమిక్స్ కాలేజ్ , పాప్ క్యాం , ఏ ఐ స్నాప్ కీ , ఏ ఐ మైండ్ స్పేస్ వంటి కొత్త ఏ ఐ ఫీచర్లతో ఈ సిరీస్‌ను పరిచయం చేసింది.రేనో 16లో 50ఎంపీ ఏ ఐ కెమెరా, 120హెచ్ జడ్ ఏమో ఎల్ ఈ డి డిస్‌ప్లే, స్నాప్డ్రాగన్ 7 జెన్ 4 ప్రాసెసర్, 6700ఎం ఏ హెచ్ బ్యాటరీ ఉండగా, రేనో 16ఎలో మీడియాటెక్ డిమెన్సిటీ 7300 చిప్‌సెట్, 7000ఎం ఏ హెచ్ బ్యాటరీ ఉన్నాయి. ఈ సందర్భంగా ఒప్పో బబుల్ స్మార్ట్ కెమెరా యాక్సెసరీ, ఎన్కో ఎయిర్ 5 ఏ ఎన్ సి ఇయర్‌బడ్స్‌ను కూడా కంపెనీ విడుదల చేసింది.రేనో 16 ధర రూ.61,999 నుంచి, రేనో 16సి ధర రూ.46,999 నుంచి ప్రారంభం కానుంది. జూలై 9 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.

# హరీష్ రావు కొత్త రాజ్యాంగం రాస్తున్నాడా..?




హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్): మూడేళ్లు మంత్రిగా ఉండి కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు. మూడు నెలలు మంత్రి ఎట్లా అవుతారు.. ఎట్లా ఇస్తారు..? కాంగ్రెస్ పార్టీ లో చేరు నిపుణులతో చర్చించి పార్టీ నిర్ణయిస్తుంది. హరీష్ రావు ను ప్రశ్నించిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి. హరీష్ రావు మూడేళ్లు మంత్రిగా ఉండి కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు. ఇప్పుడు మూడు నెలలు మంత్రి అంటున్నావు.. పదేళ్లుపరిపాలించి ..న్న.మూడేళ్లు ఇరిగేషన్ శాఖ మంత్రి అయ్యావు మూడేళ్ళలో చేయలేనిది ముడునెలల్లో ఎమ్మెచేస్తావు అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి ప్రశ్నించారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లోమాట్లాడుతూఅంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే ఫాలో అవుతారు. హరీష్ రావు కొత్త రాజ్యాంగం రాస్తున్నాడా..?అని ప్రశ్నించారు.మూడు నెలలు మంత్రి ఎట్లా అవుతారు.. ఎట్లా ఇస్తారు..? కేసీఆర్ సీఎం...ఇరిగేషన్ మంత్రి గా డిజైన్..ప్లానింగ్ అన్నీ నువ్వు మంత్రిగా ఉన్నప్పుడే జరిగింది.. మీ హయంలోనే కూలింది. సాధారణ పూరి గుడిసె కట్టే వాళ్లకు కూడా... కర్రలు ఎంత లోతు గొయ్యి తీయాలి అనే లెక్క ఉంటుంది. మీ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి రేవంత్... ఉత్తమ్ మీద మాట్లాడుతున్నాడు. మూడేళ్లు మంత్రిగా ఉండే కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు. ఇప్పుడు మూడు నెలలు మంత్రి అంటున్నావు. పిల్లలలాట లెక్క ఉందా నీకు..? మూడు నెలలు మంత్రి ఉండాలి అని నీకు అంత ఉంటేరాసిచ్చాడు అవుతుందో లేదో నాకు తెలియదు కానీ. మూడు నెలలు ఇవ్వండి అంటున్నావు కదా..? కాంగ్రెస్ పార్టీ లోకి వస్తావా..? పార్టీలో జాయిన్ అవుతావా..? చేరితే... సీఎం రేవంత్... ఉత్తం ఆలోచిస్తారు నువ్వు ఉన్నది BRS లో కాంగ్రెస్ సభ్యత్వం తీసుకో హరీష్. హరీష్ నీళ్లు నింపండి అంటున్నాడు మరి ఖమ్మం మునిగిపోవాలా. సీఎం రేవంత్ రెడ్డి కి లెటర్ పెట్టు నీళ్లు నింపండి ఖమ్మం మునిగితే నువ్వే(హరీష్) బాధ్యత తీస్కుంటా అంటూప్రజలకు మేలు జరిగే పనులు చేయండి అని సూచన చెయ్ కానీ ఇబ్బంది పెట్టె సూచనలు చెయ్యకుగురు దక్షిణ చంద్రబాబుకు ఇచ్చిండు అంటున్నరు. కెసిఆర్ టీడీపీ లో నుండి వచ్చింది మరిచారా. కేటీఆర్ కి ఏం పేరు పెట్టింది మరిచారా? అని ప్రశ్నించారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సాధించిన జూనపూడి సప్త స్వరాల సంస్థ అధ్యక్షులు జునపూడి రవి వర్మ (చిన్న)

## - సంతోషం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ఆర్గనైజర్స్



హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్): హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ కళాభారతి ప్రాంగణంలో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ పర్యవేక్షణలో జూనపుడి రవి వర్మ ( చిన్న) 7 సంఖ్య యొక్క ఇతివృత్తం పై ఆధారపడి ఒక అద్భుతమైన నాన్ స్టాప్ సింగింగ్ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు 7/7/2026 తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అనే కాన్సెప్ట్ మ్యూజికల్ ఎక్సలెన్సీ చాలెంజ్ అనే ఒక ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు జోనపుడి సప్త స్వరాలు సంస్థ అధ్యక్షులు ఫౌండర్ రవి వర్మ (చిన్న) ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్విరామంగా ఏకధాటిగా 12 గంటల ఏడు నిమిషాల పాటు 142 సినీ గీతాలను పాడి ప్రత్యేక ఇతివృత్తం కింద ఎంపిక చేసిన పాటలను ఎంచుకొని ఏడు మంది ప్రముఖ హీరోల నుండి ప్రేరేపణ పొందిన సినీ సంగీతాలను 16 మంది సహా గాయని లతో ఏడు లక్కీ డ్రా థీమ్ లతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు జోనపూడి రవి వర్మ ( చిన్న) సంగీత, సృజనాత్మకత, సమన్వయ ,సాంస్కృతిక, ప్రోత్సాహకానికి చేసిన కృషిని గుర్తించి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సంస్థ సభ్యులు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ (UBGR) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానుపూడి రవి వర్మ (చిన్న) కు రికార్డ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ డోల కుమారస్వామి, పెద్దిపాటి ఉమాదేవి, ప్యానెల్ బోర్డు ,నెంబర్స్ , ఏబీఎన్ రణధీర్, గంగాధర్ రెడ్డి, చంద్రశేఖర్, తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ లావణ్య, ఏపీ కోఆర్డినేటర్ మౌనిక .చీఫ్ గెస్ట్ గా ల్యాండ్ మార్క్ గ్రూప్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కే వెంకట్రావు పాల్గొన్నారు వీరితో పాటుగా యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ మీడియా పార్ట్నర్ స్వర శ్రీ డాక్టర్ కొండలరావు ఆర్గనైజర్స్ నాని , డాక్టర్ రుక్మిణి, రేఖా సాగర్ ,కరుణ (జున్ను, ) అపర్ణ, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోహిగ్యాలుకు వ్యతిరేఖంగా పోరాడుతున్న శ్రీరాములుకి మా పూర్తి మద్దతు



హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్): బీజేపీ మహిళా సెక్రటరీ మంజులరాణి ఆధ్వర్యంలో అందెల శ్రీరాములు గారికి మద్దతుగా , గుర్రంగూడ బీజేపీ కార్యకర్తలు, నాయకులు , మంజుల రాణి గారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం ఓట్ల కోసం సీట్ల కోసం స్వార్ధ రాజకీయాలు చేస్తూ ఉన్న నాయకుల చూస్తున్నాం, కానీ ప్రజల కోసం, ప్రజల సమస్యల కోసం భావితరాల భవిష్యత్తు కోసం మహేశ్వర నియోజక వర్గ బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు అనునిత్యం , ప్రజల కోసం పాటు పడుతూ, అక్రమ వలస దారుల కట్టడి రోహిగ్యాలుకు వ్యతిరేఖంగా పోరాడుతున్న శ్రీరాములు గారికి మా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలియచేశారు,

# వైయస్సార్‌కు ఘన నివాళులు



బాలాపూర్ జులై 8 (వన్‌నేషన్):మాజీ ముఖ్యమంత్రి, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అల్మాస్‌గూడలోని వైఎస్ఆర్ పార్క్ వద్ద ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహా ప్రతి వర్గం ప్రజల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహానేత అని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేక 16 సంవత్సరాలు గడిచినా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండటం ఆయన ప్రజాసేవకు నిదర్శనమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి



నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బండారు సత్యనారాయణ హాజరుకాగా, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, బోయపల్లి వెంకట రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, వినోద్ నాయక్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, వైఎస్ఆర్ అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోరం

## అక్రమ వడ్డీ వ్యాపారం, మోసం, బెదిరింపులు మరియు మహిళ పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడిన పాత నేరస్థుడి (సస్పెక్ట్ షీటర్) అరెస్ట్



హైదరాబాద్, జులై 8 (వన్‌నేషన్): హైదరాబాద్ సిటీ పోలీసు - గోషామహల్ డివిజన్, గోల్కొండ జోన్ పరిధిలోని గోషామహల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక మహిళ పట్ల అసభ్య ప్రవర్తన, మోసం, బలవంతపు వసూళ్లు (ఎక్స్‌టార్షన్) మరియు క్రిమినల్ బెదిరింపులకు పాల్పడిన ఒక ప్రధాన నిందితుడిని అత్యంత చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై గోషామహల్ పి.ఎస్.లో క్రైమ్ నంబర్. 246/2026 U/s 308(2), 318(2), 351(2), 292, 79 తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేశారు.

**నిందితుల వివరాలు:**

ఎ-1) ముఖేష్ (వయస్సు: 55 సంవత్సరాలు), తండ్రి పేరు: దివంగత గజరాజ్ సింగ్, వృత్తి: వ్యాపారం, కులం: లోధా బిసి, నివాసం: ఇంటి నంబర్. 14-10-449, జిన్సీ చౌరస్తా, మోహన్‌దాస్ మఠం, హైదరాబాద్. (నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడమైనది).

ఎ-2) వికాస్ సింగ్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు).

స్వాధీనం చేసుకున్న సొత్తు: ఒక జియో (Jio) బేసిక్ మొబైల్ ఫోన్, రూ. 20/-, రూ. 50/-, రూ. 100/- విలువ గల ఖాళీ బాండ్ పేపర్లు, బాధితురాలికి సంబంధించిన ఆధార్ కార్డ్ మరియు ఫోటోగ్రాఫ్ (ఏూ-1 ఆధీనం నుండి స్వాధీనం చేసుకోబడింది).

కేసు వివరాలు (సంక్షిప్తంగా): బాధితుడు అందించిన ఫిర్యాదు ప్రకారం, అతను నిందితుడైన ఎ-1 (ముఖేష్) వద్ద రూ. 4,50,000/- నగదును వడ్డీకి తీసుకున్నాడు. ప్రతి నెలా క్రమం తప్పకుండా వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ, నిందితుడు చట్టవిరుద్ధంగా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తూ వేధించసాగాడు. ఈ క్రమంలో, జూన్ 30, 2026 న నిందితుడు ముఖేష్ తన అనుచరుడైన ఎ-2 (వికాస్ సింగ్) తో కలిసి బాధితుడి ఇంట్లోకి అక్రమంగా చొరబడి, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించి, దాడికి యత్నించాడు. అంతేకాకుండా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, మహిళలను అవమానపరిచేలా ప్రవర్తిస్తూ తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేశారు.

నేర చరిత్ర: పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు ముఖేష్ మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చురుకైన 'సస్పెక్ట్ షీటర్' (ాబంజూవషే ాష్ట్రవవ్వతీ) గాను, గంజాయి సరఫరాదారుడిగా గుర్తించబడ్డాడు. ఇతనిపై గతంలో మంగళ్‌హాట్ పి.ఎస్ లో చీణూా యాక్ట్ మరియు ఐపీసీ కింద కేసులు నమోదై ఉన్నాయి. నిందితుడి కుమారుడు 'లడ్డు' కూడా మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజా విజ్ఞప్తి (Public Appeal): అధికారిక అనుమతులు, చట్టపరమైన పత్రాలు లేకుండా అధిక వడ్డీలకు ప్రైవేట్ వ్యక్తులు లేదా ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద రుణాలు తీసుకోవద్దని గోషామహల్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటువంటి లావాదేవీలు ఆర్థిక దోపిడీ, వేధింపులు మరియు నేరాలకు దారితీస్తాయి. ప్రజలు ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా రిజిస్టర్డ్ ఆర్థిక సంస్థల ద్వారా మాత్రమే రుణాలు పొందాలని సూచించారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుండి ఎలాంటి వేధింపులు ఎదురైనా తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని కోరారు.

జారీ చేసిన వారు -
(బి. శ్రవణ్ కుమార్)
ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,
గోషామహల్ పి.ఎస్, హైదరాబాద్.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**